క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

విజయనగరం క్రైమ్: విద్యార్థులు అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహాయక అగ్నిమాపక అధికారి వి. సోమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మహారాజా ఫార్మసీ కళాశాలలో రసాయనాలు వల్ల కలిగే అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి.. ప్రమాదాలు జరిగితే ఎలాంటి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, రామారావు, ప్రశాంత్, వాసు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఆరోగ్యం



ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారి పాపునాయుడు

పూసపాటిరేగ: క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించుకుంటే ఆరోగ్యం కుదుటపడుతుందని ఎంఈఓ పాపునాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు భవిత కేంద్రాన్ని సందర్శించాలన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు హిమబిందు, ఐఆర్‌టీలు ఎన్. బంగారునాయుడు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న బ్రహ్మకుమారి లత, తదితరులు

పూసపాటిరేగ: ధ్యానంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బ్రహ్మకుమారి లత అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన వై20 కార్యక్రమంలో భాగంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక స్టిక్కర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ధ్యానంతో మనసు దృఢపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. రామారావు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, బ్రహ్మకుమారీలు దేవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



గర్భిణులకు భోజనాలు అందజేస్తున్న డాక్టర్ పావని, సత్యసాయి భక్తులు

డెంకాడ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులు, ఆస్పత్రి సిబ్బందికి సత్యసాయి సేవా సమితి భక్తులు బుధవారం అన్నదాన కార్యక్రమం ద్వారా భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో డాక్టర పావని, సత్యసాయి భక్తులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పూర్తి చేయాలి



రామతీర్థంలో ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న వీటీ రామారావు

నెల్లిమర్ల రూరల్: వచ్చే నెల 15 నాటికి ఈ పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు సూచించారు. మండలంలోని రామతీర్థంలో ఈ పంట నమోదు ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంట పొలాల్లో వేసిన ప్రతి పంటనూ ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల వద్దకు వెళ్లి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ పూర్ణిమ, కంచరాపు రాము, రైతులు పాల్గొన్నారు.

మంచి చేశాం.. మద్దతివ్వండి..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- తంగుడుబిల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం
- హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



నెల్లిమర్ల రూరల్: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను మహిళకు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు

నెల్లిమర్ల రూరల్: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసి మంచి చేశామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. మండలంలోని తంగుడుబిల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుతో కలిసి ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇచ్చిన అరకొర పథకాలు సామాన్యుల చెంతకు చేరలేదన్నారు. జన్మభూమి కమిటీ సిఫార్సు చేసిన వారికే లబ్ధి చేకూరిందని ఆరోపించారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, తదితర ప్రజా ఉపయోగకరమైన పథకాలు నిష్పక్షపాతంగా అందించి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. ఓర్వలేని ప్రతిపక్షాలు నిత్యం బురద జల్లుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు.

ప్రజల జీవన స్థితిగతులు మెరుగు : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ, సీఎం జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో వివిధ వర్గాల ప్రజల కష్టాలను దగ్గరుండి చూసి నవరత్నాల పథకాలను రూపొందించారన్నారు. నవరత్నాలను శతశాతం అమలు చేసి ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపర్చారని చెప్పారు. ప్రజలకు అన్ని విధాలా మంచి చేస్తున్న సీఎంను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమళ్ల వెంకటరమణ, సీనియర్ నేత మత్స సత్యనారాయణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ పిన్నింటి చిన అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ రెడ్డి నారాయణరావు, నాయకులు పాలూరి రాజినాయుడు, రెడ్డి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ అక్కివరపు సూరప్పడు, మత్స శ్రీనివాసరావు ఎంపీడీఓ గిరిబాల, తహసీల్దార్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం: గోకపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు



విజయనగరం: 38వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సీఎం పేదల పక్షపాతి

విజయనగరం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోలగట్ల తమ్మన్నశెట్టి, జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ అన్నారు. నగరంలోని 38వ డివిజన్ 46వ సచివాలయ పరిధిలోని గోకపేట ప్రాంతంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమపథకాలను వివరిస్తూ, నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ తాగరోజు సంధ్యారాణితో కలిసి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వరంలాంటివన్నారు. లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా నిధులు జమవుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి తమ డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సన్యాసప్పడు, డివిజన్ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు విద్యావతి, యువజన అధ్యక్షుడు వి. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు..

విజయనగరం: నగరంలోని 19వ డివిజన్ 23వ సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పాట్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా నగదు జమవుతుండడంతో ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ పాట్నూరు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పాట్నూరు పద్మ మాట్లాడుతూ , ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందన్నారు. అర్హత ఉండి ధ్రువపత్రాలు పొందలేని వారికోసం ప్రత్యేకంగా జగనన్న సురక్ష పథకం అమలు చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, పాట్నూరు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో గ్రామస్వరాజ్యం



సచివాలయ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స
- తంగుడిబిల్లి నూతన సచివాలయ భవనం ప్రారంభం

నెల్లిమర్ల రూరల్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నెరవేర్చారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని తంగుడుబిల్లిలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఏకైక లక్ష్యంతో గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. గతంలో ప్రభుత్వ పని జరగాలంటే ప్రజలు జిల్లా, మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు పరుగులు తీసేవారని.. నేడు ఉన్న ఊరిలోనే అన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచ్ పిన్నింటి చిన అప్పలనాయుడు, సీనియర్ నేత మత్స సత్యనారాయణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ రెడ్డి నారాయణరావు, నాయకులు పాలూరి రాజినాయుడు, రెడ్డి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ అక్కివరపు సూరప్పడు, ఎంపీడీఓ గిరిబాల, తహసీల్దార్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

సత్య కళాశాలలో జాబ్‌మేళా రేపు

విజయనగరం టౌన్: పట్టణంలోని తోటపాలెం సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్‌వీ సాయిదేవమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్, సత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరగనున్న జాబ్‌మేళాలో ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీ, ఎంఎస్ఎన్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు అర్హులన్నారు. వివరాలకు 90327 72661, 99630 69332 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అవగాహనతోనే ప్రమాదాల నివారణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మజ్జి అప్పారావు, తదితరులు

విజయనగరం క్రైమ్: అవగాహన ద్వారానే రోడ్డు ప్రమాదాలు నియంత్రించగలుగుతామని రోడ్ సేఫ్టీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మజ్జి అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక జొన్నవలసలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సాయమందిస్తే రూ.5 వేల నగదు, ప్రశంసపత్రం అందజేస్తామన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రావ్య మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అవగాహన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జొన్నవలస ఉపసర్పంచ్ ఎల్.అప్పారావు, రోడ్ సేఫ్టీ ఎన్‌జీఓ సభ్యులు శ్రీరామ్మూర్తి, విక్రమ్‌ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామచంద్రపేటలో ‘ నాభూమి - నాదేశం’



రామచంద్రపేటలో నాభూమి-నాదేశం కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, అధికారులు

భోగాపురం: దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అదేశాల మేరకు మండలంలోని రామచంద్రపేట పంచాయతీలో అధికారులు బుధవారం ‘నాభూమి – నాదేశం’, ‘నేలతల్లికి నమస్కారం’, ‘అమరవీరులకు వందనం’ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, దుక్క శ్రీను, సుగ్గి రాము, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఏడీఓ ఆదిబాబు, ఏపీఎం రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



లక్ష్మికి నియామకపత్రం అందజేస్తున్న ఆలయ ఈఓ సుధారాణి

విజయనగరం టౌన్: పైడితల్లి అమ్మవారి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి, అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ ఈఓ కేఎల్ సుధారాణి పిలుపునిచ్చారు. దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గతంలో దేవదాయశాఖలో పనిచేసి అనారోగ్యకారణంతో మృతిచెందిన సుంకరి రమణ సతీమణి లక్ష్మికి కారుణ్య నియామకంలో భాగంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టును కేటాయించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపర్‌వైజర్ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన



పూసపాటిరేగలో కంటి వైద్యశిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ సీతారాం, తదితరులు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరానికి స్పందన లభించింది. సత్యసాయి భజన మండలి, శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సర్పంచ్ టొంపల సీతారాం ప్రారంభించారు. 148 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా.. 52 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. పరీక్షలు చేయించుకున్న వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్‌వర్మ, సిబ్బంది ఆర్‌వీ రమణ, వేదమణి, సత్యసాయి భజనమండలి సభ్యులు బి. రామారావు, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం: రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

148 మంది రోగులకు వైద్య సేవలు

విజయనగరం: కథానాయకుడు మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఎస్‌వీసీ రంజని, శివరంజని థియేటర్‌లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో 148 రోగులను పరీక్షించారు. కృష్ణ, మహేష్‌బాబు, సుధీర్‌బాబు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మంచు కుమారస్వామి కంటి ఆస్పత్రి, ఎస్‌వీసీ థియేటర్ సహకారంతో వైద్యశిబిరం నిర్వహించినట్లు అభిమానులు తెలిపారు. కార్యక్రమంలో అభిమానులు హుస్సేన్, ఆర్‌వీ రమణరాజు, రాంబాబు, కె. ఈశ్వరరావు, ఎం.సాంబ, ఎ.మురళి, ఎం.రాజేష్, ఎం.ప్రకాష్, కె.విజయ, మల్ల భాస్కర్, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా పౌరసేవలు

- నగరపాలక కమిషనర్ శ్రీరాములనాయుడు

విజయనగరం: విధి నిర్వహణలో సాంకేతిక పరమైన అంశాలలో మెలకువలను వృద్ధి చేసుకొని పౌర సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు సచివాలయ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. పుర పాలన, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి అడ్మిన్, ఎడ్యుకేషన్, ప్లానింగ్, ఎమినిటీస్, శానిటేషన్, వెల్ఫేర్ కార్యదర్శులకు నాలుగు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించారు. స్థానిక మహిళా ప్రాంగణం ఆవరణలో ఈ మేరకు విశ్రాంతి డిప్యూటీ కలెక్టర్ బి. శ్రీనివాస్, విశ్రాంత ట్రెజరీ అధికారి వై. సంఘమేశ్వరరావు శిక్షణలో మెలకువలపై అవగాహన కల్పించారు. బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న కార్యదర్శులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ఆర్.ఎస్ నాయుడు, కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు మాట్లాడుతూ, విస్తృతమవుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు.

ఆంజనేయస్వామి ప్రతిమ ధ్వంసం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని దన్నానపేట కొండపై ఆంజనేయస్వామి పింగాణి ప్రతిమను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని గ్రామ సర్పంచ్ గేదెల రామ చిరంజీవి, ఎంపీటీసీ ప్రతినిధి తర్లాడ దుర్గారావు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ, గ్రామంలోని కొండపై దాసాంజనేయ ఆలయ నిర్మాణానికి గతేడాది శ్రీకారం చుట్టామన్నారు. అయితే ఆలయ నిర్మాణం చేపట్టనివ్వకుండా గ్రామానికి చెందిన ఓ వర్గం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిమను ధ్వంసం చేయడం బాధను కలిగించిందన్నారు. దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నారాయణరావు, తదితరులు కొండను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.



దన్నానపేట కొండపై మీడియాతో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు

రైతులకు నాణ్యమైన ఎరువులు

- జిల్లా వ్యవసాయ అధికారి రామారావు



ల్యాబ్‌లో ఎరువుల పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామారావు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: రైతులు, ఆర్‌బీకేల నుంచి శాంపిల్స్ తీసుకుంటూ వాటిని పరీక్షించి నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు అన్నారు. పట్టణంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోనూ ఓ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ల్యాబ్‌లో అధిక సంఖ్యలో ప్రయోగ పరీక్షలు చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ కోటేశ్వరరావు, ఏఓలు శ్రీలక్ష్మి, ప్రసాదరావు, సూరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో గురువారం ఉదయం 10 గంటలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎన్‌సీఎస్ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్, మహేంద్ర ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లాపరోస్కోపిక్ జనరల్ సర్జన్లు డాక్టర్ బి.మహేంద్రగిరి, డాక్టర్ ఎల్.శ్రీనివాసరావు, ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బి.ప్రశాంతి, డాక్టర్ కె.జైశంకర్‌కృష్ణ పాల్గొని రోగులను పరీక్షిస్తారని చెప్పారు. ఈ శిబిరంలో బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, ఈసీజీ, గుండె పరీక్షలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నామినేషన్ల పర్వానికి నేటితో తెర

విజయనగరం రూరల్: గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ గురువారంతో తెరపడనుంది. ఈ నెల 10 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టగా రెండు రోజుల్లో వార్డు స్థానాలకు 20, వంగర మండలం నుంచి రెండు సర్పంచ్ స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలైందని జిల్లా పంచాయతీ అధికారి ఎల్ఎస్‌వీ శ్రీధర్‌రాజా తెలిపారు. జిల్లాలో 6 సర్పంచ్ స్థానాలకు, 54 వార్డులకు ఈ నెల 19న ఉప ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఫిర్యాదుపై విచారణ

భోగాపురం: మండలంలోని ముక్కాం జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సిమెంట్, ఐరన్ వంటి నిర్మాణ సామాగ్రి ఇవ్వకుండానే ఆన్‌లైన్‌లో ఇచ్చినట్లు అధికారులు చూపిస్తున్నారంటూ కొంతమంది లబ్ధిదారులు గ్రీవెన్స్ సెల్‌లో ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గజపతినరం, నెల్లిమర్ల హౌసింగ్ డీఈలు ఎం. సత్యనారాయణ, మురళి ముక్కాం సచివాలయంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో బుధవారం విచారణ చేపట్టారు. సిబ్బంది అందుబాటులో లేపోవడంతో విచారణను ఈనెల 16కు వాయిదా వేశారు.

నేడు ‘గడప గడపకు..’

భోగాపురం: మండలంలోని రామచంద్రపేట, తోటపల్లి గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

రూ. 68 వేల రికవరీకి ఆదేశం



నివేదికలు పరిశీలిస్తున్న అధికారులు

నెల్లిమర్ల రూరల్: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పనులపై గడిచిన కొద్ది రోజుల నుంచి నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ పూర్తయింది. ఈ మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. సామాజిక తనిఖీల్లో భాగంగా ఆయా గ్రామాల్లో గుర్తించిన లోపాలను అధికారులు ప్రకటించారు. క్షేత్ర సహాయకుల నుంచి రూ.55వేలు, టీఏల నుంచి రూ.8వేలు, కంప్యూటర్ ఆపరేటర్ల నుంచి రూ. 5వేలు రికవరీ చేయాలని అంబుడ్స్‌మన్ డాక్టర్ అన్నపూర్ణదేవి, ప్రిసైడింగ్ అధికారి శారాదాదేవి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రవీంద్ర, ఏపీడీ లక్ష్మణ, ఎంపీడీఓ గిరిబాల, ఏపీఓ అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.